కాంగ్రెస్ నైజాన్ని గుర్తించాలి..

# 'కాసాని'ని గెలిపించుకోవాలి

**ఆధిపత్య రాజకీయాలకు చరమగీతం పాడుదామంటున్న బీసీ నేతలు**



ఎంతోకాలంగా బీసీలను దగా చేస్తున్న కాంగ్రెస్ నైజాన్ని ఇకనైనా గుర్తించాలని బీసీ సంఘాలు కోరుతున్నాయి. కాంగ్రెస్ నేతల కుటిల, కుట్ర రాజకీయ తంత్రాలను బీసీలంతా తెలుసుకోవాలని బీసీ నేతలు సూచిస్తున్నారు. ఆధిపత్య రాజకీయాలకు చేవెళ్ల ఎన్నికల్లోనే చరమగీతం పాడాలని వారు పిలుపునిస్తున్నారు. బీసీలు తలెత్తుకుని బతకాలంటే రాజ్యాధికారం దక్కాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా నేతలు గుర్తు చేస్తున్నారు. పాలనలో బీసీలు తమ వాటా తాము పొందేందుకు బీఆర్ఎస్ పార్టీ బాటలు వేస్తున్నదని నేతలు కొనియాడుతున్నారు. బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ మాత్రమే బీసీల గొంతుకగా నిలువగలరని, ఆయన్ని గెలిపించుకునేందుకు బీసీల్లోని అన్ని కులాలు ఏకతాటిపైకి వచ్చి గెలిపించుకోవాలని కోరుతున్నారు. అన్ని రంగాల్లో బీసీల వాటా బీసీలకు దక్కినప్పుడే బీసీల అస్తిత్వం పెరుగుతుందని నేతలు వివరిస్తున్నారు. కాసాని జ్ఞానేశ్వర్‌ను పార్టీలకతీతంగా గెలిపించుకునేందుకు బీసీలంతా సిద్ధంగా ఉండాలని నేతలు పిలుపునిస్తున్నారు. - రంగారెడ్డి, మే 10 (నమస్తే తెలంగాణ)

### బీసీ నేతను గెలిపించుకుందాం



పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ నేతను గెలిపించుకుంటేనే బీసీల సమస్యలపై పోరాటం చేస్తారు. గతంలో గెలిచిన ఇద్దరు నాయకులు బీసీలను పట్టించుకోలేదు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం గత 40 ఏండ్లుగా నిరంతరం కృషి చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిస్తే బీసీల గొంతుకను పార్లమెంట్‌లో వినిపిస్తారు. 96 కులాలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఘనత జ్ఞానేశ్వర్‌కే దక్కుతుంది.

- అశోక్‌గౌడ్, పెద్దవేడు(షాబాద్)

### బీసీల సత్తా చూపెట్టాలి



ఎంపీ ఎన్నికల్లో బీసీలంతా తమ సత్తా ఏంటో ఓటు ద్వారా చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఒక నాయకుడు సోషల్ మీడియాలో దమ్ముంటే మీ బీసీ నాయకుడిని గెలిపించుకోవాలని విసిరిన సవాల్‌ను బీసీలంతా గమనించి ముదిరాజ్ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం పనిచేయాలి. గ్రామాల్లో ఉన్న కుల సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి గెలిపించేలా కృషి చేయాలి.

- మల్లేశ్ ముదిరాజ్, చందనవెల్లి(షాబాద్)

### బీసీల ఐక్యత, ఓటు రుచి దెబ్బ చూపిస్తాం



కాంగ్రెస్, బీజేపీలకు ఈ ఎన్నికల్లో బీసీల ఐక్యత, ఓటు రుచి దెబ్బ చూపిస్తాం. బీసీలను అణచివేయాలన్న లక్ష్యంతో ఎవరు పని చేస్తున్నా వారికి ఈ ఎన్నికల ద్వారా తగిన బుద్ధి చెబుతాం. బీఆర్ఎస్ బలపరచిన బీసీల ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు వెన్నంటి ఉంటాం. ఎన్నో ఎండ్ల నుంచి బీసీలను మభ్యపెట్టి కాలం వెళ్లదీస్తున్న అగ్రకులాల పప్పులు ఇక ఉడకవు.

- గొల్ల రాములు, బెన్నూరు, యాలాల మండలం

### ఆధిపత్య వర్గాల పార్టీలను ఓడించే సమయం వచ్చింది



ఆధిపత్య వర్గాల పార్టీలను ఓడించే సమయం వచ్చింది. బీసీ వర్గాలు ఏకమై మన బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు తమ ఓటని తేల్చి చెబుతున్నాయి. కాసానిని గెలిపించుకుని బీసీల శక్తిని చాటుతాం. బీసీలను అవమానపర్చేలా మాట్లాడుతున్న ఇతర రాజకీయ పార్టీల దురహంకార మాటలకు త్వరలోనే సమాధానం చెప్తాం. మన బీసీల గొంతుకను లోక్‌సభలో వినిపిద్దాం.

- కందనెల్లి రాములు, ఎన్కేపల్లి, యాలాల మండలం

### బీసీలు ఒక్కటి కావాలి



బీసీల ఓట్లు బీసీలకే వేయించాలి. బీసీలు ఒక్కటై మన సత్తా చూపించాలి. అహంకారపరులకు తగిన గుణపాఠం చెప్పాలి. చేవెళ్ల పార్లమెంట్‌లో అత్యధిక ఓట్లు బీసీలవే ఉన్నాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీలకు మంచి అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీతోనే సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందుతాయి.

- కరుణాచారి, విశ్వకర్మ సంఘం నాయకుడు

### కాసానిని గెలిపించుకుందాం



చేవెళ్ల పార్లమెంట్ నుంచి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందాం. బీసీలు చీలికలు పేలికలుగా విడిపోతే ఎప్పటికీ గెలువలేము. బీసీలందరినీ ఒక్క తాటిమీదకు తీసుకొచ్చి కాసాని నాయకత్వాన్ని బలపర్చుదాం. ప్రతి గడపకు పోయి బీసీల ఓట్లు కాసానికి వేసేలా ప్రచారం చేద్దాం. బీసీని గెలిపించుకోకపోతే మన ఆత్మగౌరవాన్ని మనమే దిగజార్చుకున్నవాళ్లమవుతాం.

- దిండు భూపేశ్‌గౌడ్ (గౌడ సంఘం నాయకుడు)

### బీసీల ఐక్యతను చాటిచెప్పాలి



బీసీలను విస్మరించే పార్టీలకు తగిన గుణపాఠం చెప్పి బీసీల ఐక్యతను చాటిచెప్పాలి. ఇంతకు మించిన మంచి సమయం ఉండదు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలుపు కోసం మనం దరం కృషిచేయాలి. ఈ ఎన్నికలతోనే బీసీ కులాల చైతన్యాన్ని ప్రదర్శించాలి. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసానిని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపుదాం. - రాజు, ప్రశాంతినగర్ కాలనీ

### కాసాని గెలుపు ఖాయం



బీసీ నాయకుడిగా ఎంతో కాలంగా సేవలందిస్తున్న కాసాని గెలుపు ఖాయం. నిస్వార్థంగా సుదీర్ఘకాలంగా ఆయన ముదిరాజ్‌లు, బీసీల సమస్యలపై పోరాడుతున్నారు. అలాంటి వ్యక్తిని గెలిపించి పార్లమెంట్‌కు పంపాలి. అప్పుడే బీసీల అభివృద్ధికి గొంతుకగా ఆయన మరింత సేవలందించే అవకాశం ఉంటుంది. బీసీలు సామాజిక చైతన్యం దిశగా అడుగులు వేయాలి.

- రాఘవేంద్రాచారి, కొండాపూర్

### బీసీల సమస్యలను పరిష్కరించే సమర్థుడు



బీసీలంతా ఐకమత్యంతో ఉన్నప్పుడే తమ బలం బహిర్గతం అవుతుంది. బీసీలను చిన్నచూపు చూస్తున్న కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయి. చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ బీసీల సమస్యలు తెలుసుకోవడంతో ముందుండి పరిష్కరించే సమర్థుడు. ఇలాంటి నాయకుడిని లోక్‌సభకు పంపితే బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారు. - గుమ్మడి కుమార్, మైలార్‌దేవ్‌పల్లి

### బీసీల పక్షపాతి కేసీఆర్



మాజీ సీం కేసీఆర్ బీసీల పక్షపాతి. బీసీల అభివృద్ధి కోసం పాటుపడుతూ వారిని ప్రోత్సహించేందుకు చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్‌కు టికెట్ కేటాయించారు. బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి బీసీ నాయకుడిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉన్నది. ఇలాంటి మంచి అవకాశం మరలా రాదు, అవకాశం వచ్చినప్పుడే మన బలం, బలగం చూపించుకోవాలి.

- రాముయాదవ్, మైలార్‌దేవ్‌పల్లి

### చేవెళ్ల గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలి



బీసీ అభ్యర్థి కాసానిని గెలిపించి చేవెళ్ల గడ్డపై గులాబీ జెండాను ఎగురవేయాలి. కాంగ్రెస్, బీజేపీలు బీసీలను పట్టించుకోవడం లేదు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించడం అభినందనీయం. కాసాని జ్ఞానేశ్వర్‌ను పార్లమెంటుకు పంపితే బీసీల సమస్యలు పరిష్కారమవుతాయి. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలంతా ఒక్కసారి ఆలోచించాలి.

- రాజేందర్, గురుదోట్ల, ధారూరు మండలం

### బీసీలు ఏకతాటిపైకి రావాలి



బీసీలంతా పార్టీలకతీతంగా ఏకతాటిపైకి వచ్చి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి. పార్లమెంటులో తెలంగాణ రాష్ట్రంలో హక్కుల కోసం పోరాడేది ఒక్క బీఆర్ఎస్ పార్టీ ఎంపీలే. కాసానికి ప్రజల్లో మంచి గుర్తింపు ఉన్నది. జ్ఞానేశ్వర్ ఎంపీగా గెలిస్తే చేవెళ్ల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది.

- వడ్డే ఎల్లప్ప, నాగసముందర్, ధారూరు మండలం

### కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిస్తాం



చేవెళ్ల ఎంపీగా బీసీ బిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించేందుకు తమ వంతు కృషిచేస్తున్నాం. కేంద్రంలో బీఆర్ఎస్ ప్రాముఖ్యతను చూపాలంటే ఎంపీ స్థానాలను గెలిపించుకోవాలి. దీనికిగాను తమ బీసీ నాయకుడిని గెలిపించుకునేందుకు కృషిచేస్తాం. సమస్యల పరిష్కారం పొందాలంటే బీసీ నేతను ఎంపీగా ఎన్నుకోవాలి. బీసీలంతా ఐక్యంగా ఉండాలి.

- కాంగారి బాలకృష్ణాగౌడ్, కులకచర్ల

### కాసానిని గెలిపించాలి



బీసీలకు అన్ని విధాలుగా న్యాయం జరుగాలంటే బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను ఎంపీగా గెలిపించాలి. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గంలో చాలాకాలంగా రాని అవకాశం బీసీలకు వచ్చింది. ఈ అవకాశాన్ని బీసీలందరూ సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు సక్రమంగా అందాలంటే బీసీ నాయకుడు గెలువాలి.

- పర్వతాపురం ఆంజనేయులు, చెల్లాపూర్, కులకచర్ల మండలం

# బీఆర్ఎస్ గెలుపుతోనే గ్రామాల అభివృద్ధి



పాలమాకులలో మటన్ కొడుతూ కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్న మండలాధ్యక్షుడు చంద్రారెడ్డి, జడ్పీటీసీ తన్విరాజు

శంషాబాద్ రూరల్, మే 10: బీఆర్ఎస్ గెలుపుతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని శంషాబాద్ జడ్పీటీసీ తన్విరాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కె.చంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం పాలమాకులలో ప్రచారం నిర్వహించారు. మటన్ కొడుతూ, కూరగాయలు అమ్ముతూ కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. వారు మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్నిరంగాల్లో ఆదర్శంగా నిలిచిందన్నారు. అభివృద్ధి నిధులివ్వని బీజేపీ కేవలం దేవుడి పేరుతో ఓట్లు వేయించుకోవాలని చూస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఒక్కహామీని అమలు చేయలేదని విమర్శించారు. బీసీ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను చేవెళ్ల ఎంపీగా గెలిపించి పార్లమెంట్‌కు పంపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మోహన్‌రావు, వైస్ ఎంపీపీ నీలంనాయక్, రవీందర్‌నాయక్, గూడల కృష్ణగౌడ్, మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్‌గౌడ్, మండల మీడియా సెల్ కన్వీనర్ శ్రీధర్‌గౌడ్, రాజునాయక్, గుర్రంపల్లి శ్రీనివాస్‌యాదవ్, రమేశ్‌గౌడ్, శ్రీశైలంగౌడ్, శివరాంనాయక్, గూడేపు ఆశోక్, శభరిగౌడ్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ ప్రచారంలో నేతలు**

# కారు గుర్తుకు ఓటు వేయండి

- కార్పొరేటర్ పద్మావతి పాపయ్యయాదవ్
- కాసానికి మద్దతుగా ముమ్మరప్రచారం

బండ్లగూడ, మే 10: బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ కోరారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన పరిధిలోని 7వ డివిజన్‌లో శుక్రవారం అమె పలు కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో హపీజ్‌ఖాన్, నదీం, సావిత్రి, రాజు, మస్తాన్, షరీఫ్ పాల్గొన్నారు.



పద్మశ్రీహిల్స్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ పద్మావతి పాపయ్యయాదవ్

**నెమలినగర్‌లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం**

మణికొండ: చేవెళ్ల లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలింపించాలని మాజీ ఎంపీపీ తలారి మల్లేశ్ ఓటర్లను కోరారు. శుక్రవారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి మణికొండ నెమలినగర్‌లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బుద్దోలు శ్రీరాములు, కౌన్సిలర్లు వసంత్‌రావు చౌహన్, నవీన్‌కుమార్, బుద్దోలు కావ్య, శైలజ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



నెమలినగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ తలారి మల్లేశ్

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ ఆదేశాలతో బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా యూసుఫ్‌గూడలో కార్పొరేటర్ బండారి రాజ్‌కుమార్ ప్రచారం నిర్వహించారు. లక్ష్మీనరసింహనగర్ మహమ్మదీయ మసీదు వద్ద శుక్రవారం ప్రార్థనల అనంతరం ముస్లింలకు కరపత్రాలు పంపిణీ చేసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి నర్సింగ్‌దాస్, బసవరాజు సత్యనారాయణ, షబ్బీర్, హసన్, నాగరాజు, సమీ, సలీం, శంకర్, గోపాలస్వామి పాల్గొన్నారు. - జూబ్లీహిల్స్




### అత్తాపూర్‌లో పోలీసుల కవాతు



అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

బండ్లగూడ, మే 10: లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా అత్తాపూర్ పోలీసులు శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. వివిధ పోలీస్ బలగాలతో చింతల్‌మెట్, సులేమాన్‌నగర్, ఎంఎం పహడీ ప్రాంతాల్లో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు.



అత్తాపూర్‌లోని ఆదర్శ్ మోటార్స్ షోరూంలో మారుతి కొత్త మోడల్ స్విఫ్ట్ కారును టాలీవుడ్ హీరో నవదీప్ శుక్రవారం మార్కెట్‌లోకి విడుదల చేశారు. నవదీప్ మాట్లాడుతూ.. మారుతి బెస్ట్ మెయింటనెన్స్ ఫ్రీకార్ల ఆటోమోటివ్ షోరూంలో సరికొత్త స్విఫ్ట్ కారును మార్కెట్లోకి విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇందులో 6 ప్రోగ్రాంలు ఉన్నాయని, రివర్స్ కెమెరా పార్కింగ్, ఎబీఎస్ విత్ ఈబీడీ లాంటి అడ్వాన్స్ ఫీచర్స్‌తో పాటు 6 సింగిల్ టోన్, 3 డ్యూయల్స్ ఉన్నాయి. కార్యక్రమంలో ఆదర్శ్ ఆటోమోటివ్స్ సీఈఓ నలినీకాంత్, జనరల్ మేనేజర్ రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు. - జూబ్లీహిల్స్

# పార్టీని వీడేదిలేదు.. తప్పుడు వార్తల్ని నమ్మొదు



శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గణేశ్‌గుప్త, చైర్మన్ సుష్మ తదితరులు

శంషాబాద్ రూరల్, మే 10: తాము పార్టీని విడుతున్నట్లు వస్తున్న వార్తల్లో ఏమాత్రం నిజంలేదని శంషాబాద్ మున్సిపల్ పాలకవర్గ సభ్యులు స్పష్టం చేశారు. శుక్రవారం శంషాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ నేత గణేశ్ గుప్త, మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ మాట్లాడుతూ.. ఇటీవల ఆరుగురు కౌన్సిలర్లు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. దీంతో మిగిలిన సభ్యులు పార్టీని వీడుతున్నట్లు సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోందని, ఆ ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ బండి గోపాల్, కౌన్సిలర్లు మేకల వెంకటేశ్, చెన్నం అశోక్, ఆయిల్ కుమార్, అజయ్, నాయకులు మురళీయాదవ్, కొన్నమొల్ల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, ప్రసాద్‌లతో పాటు పలువురు ఉన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర కీలకం

ఖైరతాబాద్, మే 10: ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర కీలకమని ఆలిండియా బ్యాక్‌వర్డ్ పీపుల్స్ సునామీ పార్టీ జాతీయ అధ్యక్షుడు సీహెచ్ భూపాల్‌గౌడ్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ 95 శాతం ఉంటే, అధికారం మాత్రం ఐదు శాతం ఉన్న వారే చెలాయిస్తున్నారని తెలిపారు. ఆ కొద్ది శాతం నాయకులు సైతం ప్రజల సొమ్మును పెద్దలకు దోచిపెడుతున్నారన్నారు. కొన్ని మీడియా సంస్థలు నేర కథనాలకు ఇచ్చిన ప్రాధాన్యత పేదల సమస్యలపై స్పందించడం లేదన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియా ప్రజల పక్షాన నిలబడాలన్నారు.

# తాగునీటి సమస్యలపై స్పెషల్ డ్రైవ్

జూబ్లీహిల్స్, మే 10: తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని జలమండలి డివిజన్-6 జీఎం ఎస్.హరిశంకర్ పేర్కొన్నారు. శుక్రవారం ఎస్పీఆర్ సెక్షన పరిధిలోని హబీబ్ ఫాతిమానగర్, సీతారామ భక్తిసమాజ్ గల్లీల్లో పర్యటించి వాటర్ ప్రెషర్, క్లోరిన్ పరీక్షలు చేశారు. లోప్రెషర్, కలుషిత నీటి సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఎస్పీఆర్ హిల్స్ సెక్షన్ మేనేజర్ రాజేందర్‌నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

జూబ్లీహిల్స్, మే 10: ఎన్నికలు సజావుగా.. ప్రశాంతంగా నిర్వహించడంలో అధికారులు కీలకపాత్ర పోషించాలని ఎన్నికల ప్రత్యేకాధికారి, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. ఈనెల 13న జరుగనున్న ఎన్నికల విధుల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరికి కేటాయించిన విధులను ఆయా విభాగాల అధికారులు సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. శుక్రవారం షేక్‌పేట్ నారాయణమ్మ కాలేజీలో ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్‌కు నిర్వహించిన 2 రోజుల శిక్షణ ముగిసింది. కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఏఆర్వోలు దశరథ్‌సింగ్ రాథోడ్, సేవా ఇస్లావత్, తహసీల్దార్ నయీముద్దీన్, నోడల్ ఆఫీసర్, యూసీడీ డీపీఓ వెంకటకిషన్‌రావు, మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

# 'కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి'

బంజారాహిల్స్,మే 10: కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలంటే.. కారు గుర్తుకు ఓటేయాలని సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్ పిలుపునిచ్చారు. బంజారాహిల్స్ డివిజన్‌లోని ఎన్‌బీనగర్, ఎన్‌బీటీనగర్ బస్తీల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నేత కె.విప్లవ్‌కుమార్‌తో కలిసి పద్మారావుగౌడ్ రోడ్‌షో నిర్వహించారు. బీఆర్ఎస్‌ను గెలిపించి కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలని కోరారు.



బంజారాహిల్స్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్రనేత కె.విప్లవ్‌కుమార్..

**జూబ్లీహిల్స్‌లో..**

జూబ్లీహిల్స్ డివిజన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఫిలింనగర్‌లోని జ్ఞానీజైల్‌సింగ్‌నగర్, అంబేద్కర్‌నగర్, స్వామి వివేకానందనగర్, గౌతమ్‌నగర్ ప్రాంతాల్లో పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని కోరారు. సీనియర్ నేత జె.బాబుయాదవ్ అన్నారు. కార్యక్రమంలో కొల్కుల శ్రీకాంత్, కమల్, కృష్ణయాదవ్, అక్తర్, సయ్యద్ బిన్ ఖార్వన్, అనీశ్, యాదగిరి, రామకృష్ణ పాల్గొన్నారు.



రహ్మత్‌నగర్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్ద సంఖ్యలో వచ్చిన జనాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాగంటి

**బోరబండలో..**

ఎర్రగడ్డ: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సూచనతో మధురానగర్‌లోని మదీనా మసీదు వద్ద బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎం.ఆనంద్‌కుమార్, సయ్యద్‌జావిద్, ఫక్రుద్దీన్, హనీఫ్, షాకిర్, సయ్యద్ ఖాజా, సర్సింహగౌడ్, సందీప్, కుమార్ ప్రచారంలో పాల్గొన్నారు.

**హిమాయత్‌నగర్‌లో..**

హిమాయత్‌నగర్: బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నివర్గాల జీవితాల్లో వెలుగులు నింపి, రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసిందని మాజీ కార్పొరేటర్ జె.హేమలతయాదవ్, బీఆర్ఎస్

**మైనార్టీలు బీఆర్ఎస్ వెంటే..**

ఖైరతాబాద్: మైనార్టీలు బీఆర్ఎస్ వెన్నంటి ఉంటారని ఆ పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఖైరతాబాద్‌లోని బడా మసీదు వద్ద కారు గుర్తుకు ఓటేయాలని ముస్లిం ఓటర్లను అభ్యర్థించారు. ఈ ఎన్నికల్లో పద్మారావుగౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గజ్జెల ఆనంద్, ఆంజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**పజ్జన్నను గెలిపించాలంటూ..**

పద్మారావుగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలంటూ హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్‌పర్సన్ కె.ప్రసన్నరామ్మూర్తి నేతృత్వంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎస్‌కే అహ్మద్, నాయకులు రజని పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ విజయంతోనే అభివృద్ధి సాధ్యం..**

వెంగళరావునగర్: బీఆర్ఎస్ విజయంతోనే అభివృద్ధి సాధ్యమని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. శుక్రవారం రహ్మత్ నగర్ డివిజన్ లో బీఆర్ఎస్ అభ్యర్థి పజ్జన్న విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నజీర్, ఫయాజ్, నాగరాజు, అరుణ్, చోటు, లియాఖత్ అలీ, బషీర్, దనుజ, స్రవంతి, సుజాత తదితరులు పాల్గొన్నారు



శంషీర్‌బాగ్ బస్తీలో బీఆర్ఎస్ నాయకులు



మధురానగర్‌లోని మదీనా మసీదు వద్ద..



ఖైరతాబాద్ బడా మసీదు వద్ద 'మన్నె'..

# స్వలాభం కోసమే పార్టీ మార్పు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సహకార సంఘం చైర్మన్ మల్లారెడ్డి


శంషాబాద్ రూరల్, మే 10: స్వలాభం కోసం కౌన్సిలర్ స్రవంతిశ్రీకాంత్‌రెడ్డి పార్టీ మారారని బీఆర్ఎస్ మున్సిపల్ బీసీసెల్ ప్రధాన కార్యదర్శి చేవెళ్ల ప్రసాద్, సహకార సంఘం చైర్మన్ ముద్దం మల్లారెడ్డి, తోటరాములు, జెల్లపల్లి శ్రీనివాస్, రమేశ్, శ్రీశైలంచారిలు విమర్శించారు. శుక్రవారం శంషాబాద్ పట్టణంలోని మధురానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. 23వ వార్డు కౌన్సిలర్ స్రవంతి, వార్డు అధ్యక్షుడు పవన్‌గౌడ్, జైహింద్‌రెడ్డి మరికొందరు అభివృద్ధి కోసం పార్టీ మారినట్లు చెప్పడం విడ్డూరమని అన్నారు. కౌన్సిలర్‌గా పోటీ చేసే అవకాశం ఇచ్చిన పార్టీని, గెలిపించిన ఓటర్లను మోసం చేసిన స్రవంతికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

# నర్సులను నర్సింగ్ అధికారులుగా గుర్తిస్తాం


ఖైరతాబాద్, మే 10: అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని నిమ్స్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డైరెక్టర్ డాక్టర్ బీరప్ప వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం ఇక నుంచి నర్సులను నర్సింగ్ అధికారులుగా గుర్తిస్తారని, నిమ్స్‌లో పనిచేస్తున్న వారికి కూడా అది వర్తిస్తుందన్నారు. అనంతరం 'నర్సెస్ టైమ్స్' మ్యాగజైన్‌ను ఆవిష్కరించారు. నిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, డీన్ డాక్టర్ లీజా రాజశేఖర్, డాక్టర్ శాంతివీర్, అసోసియేట్ డీన్ డాక్టర్ నాగేశ్వర్‌రావు, డాక్టర్ వసుంధర తులసీ, ద్రాక్షాయని, దేవీ, లలిత కుమారి, నర్సెస్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆశాలత, ఎస్.విజయకుమారి, డిప్యూటీ రిజిస్ట్రార్ ఎం.రాజ్‌కుమార్, ప్రజా సంబంధాల అధికారి సత్యగౌడ్ పాల్గొన్నారు



నర్సుల దినోత్సవంలో డైరెక్టర్ డాక్టర్ బీరప్ప



ముస్లింలకు బీఆర్ఎస్ కరపత్రాలను అందజేస్తున్న ప్రసన్న రామ్మూర్తి, బీఆర్ఎస్ శ్రేణులు



రాజేంద్రనగర్‌లో బీఆర్ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసానికి మద్దతుగా..